క్లుప్తంగా

మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు అందిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: ఏపీ సంచారజాతుల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆలూరురోడ్డులో నివసిస్తున్న నిలిషికారీ మహిళలు చీరలు పంపిణీ చేశారు. బుధవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇందిరాదేవి మాట్లాడుతూ నీలిషికారీల కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేయించాలన్నారు. షికారీలకు సంక్షేమ పథకాలన్నీ అందేలా చూడాలన్నారు. సంఘం నేతలు జానకి, రత్న, రిజ్వానా, గోవిందమ్మ, రాజమ్మ, శివమ్మ, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కుళ్లాయప్ప ఉన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి



పనులను ప్రారంభిస్తున్న నైరుతిరెడ్డి

గుంతకల్లు రూరల్: బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి పేర్కొన్నారు. కసాపురం బస్టాండ్ సమీపంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు బుధవారం గ్రామస్తులతో కలిసి ఆమె కలిసి భూమిపూజ చేశారు. ఎంపీపీ బీవీ మాధవి, సర్పంచ్ రాయల్ అనిత, ఎంపీటీసీ జ్యోతి, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం నేతలు వినోద్‌కుమార్ రెడ్డి, వంశీ యాదవ్, రామాంజనేయులు, గంతుల లక్ష్మన్న, బెస్త మనోహర్, గంతుల రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకుడు స్వామిదాస్, పవన్ ఆంజనేయులు, రామానంద్, నాగరాజు, హరి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

పెద్దవడుగూరు: కోనాపురంలో 20 కుటుంబాలు టీడీపీని వైఎస్సార్‌సీపీలో చేరాయి. బుధవారం గ్రామంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో రాజాకొండయ్య వర్గం సభ్యులు లక్ష్మీనాయుడు, బంకు రాజు, తిరుపాలు, రామ్మూర్తి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు వారు పేర్కొన్నారు.

చిరుధాన్యాల సాగుపై ఆసక్తి చూపాలి

గార్లదిన్నె: రైతులు చిరుధాన్యాల సాగుపై ఆసక్తి చూపాలని వ్యవసాయశాఖ ఏడీ రవి సూచించారు. బుధవారం శిరివరంలో వేరుశనగ సాగును వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా ఏడీ మాట్లాడుతూ వేరుశనగ సాగు చేసి 30 రోజులు కావడంతో ఎకరాకు 200 కేజీలు జిప్సం వేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో వర్ష సూచన ఉన్నందున రైతులంతా వేరుశనగ, కంది, చిరుధాన్యాల సాగుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఏఓ సోమశేఖర్, వీహెచ్‌ఏ గంప రాజు, రైతులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్



నిందితులను అరెస్ట్ చూపుతున్న పోలీసులు

బుక్కరాయసముద్రం: ఆలయాల్లో విలువైన ఆభరణాలు అపహరించుకెళుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. బీకేఎస్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం నిందితుల వివరాలను సీఐ నాగార్జునరెడ్డి ఎస్ఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడిన ధర్మవరానికి చెందిన ఫయాజ్‌బాషా, షేక్ ఫారూక్ బాషా, దుంగావత్ నాగేంద్ర తమ అవసరాలు తీర్చుకునేందుకు చోరీలకు పాల్పడేవారు. ఇటీవల బీకేఎస్ మండలం రెడ్డిపల్లిలోని పెద్దమ్మ ఆలయంలో అమ్మవారి ముకుటం, శింగనమల మండలం శివపురంలో వెలసిన పెద్దమ్మ ఆలయంలో అమ్మవారి రెండు తాలిబొట్లు, చెవి రింగు అపహరించుకెళ్లారు. ఈ చోరీల దర్యాప్తును ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలీసులు పక్కా ఆధారాలతో బుధవారం ఉదయం అనంతపురంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న అనంత సాగర్ కాలనీలో తచ్చాడుతున్న ఫయాజ్ బాషా, ఫారూక్ బాషా, నాగేంద్రను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో చోరీలను వారు అంగీకరించడంతో చోరీ చేసిన సొత్తుతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.

వలంటీర్లకు వందనం

కోవిడ్ బాధితులకు ఎనలేని సేవలు



మహిళకు మాస్కు అందిస్తున్న వలంటీర్ హాజీ(ఫైల్)

యాడికి: కోవిడ్ విపత్కాలంలో యాడికి మండల కేంద్రంలో నం:1 సచివాలయానికి చెందిన వలంటీర్ హాజీ మరి కొందరు వలంటీర్లతో కలిసి కోవిడ్ బాధితులకు సేవలందించారు. రోజూ హోం క్వారంటైన్‌లో ఉన్న వారి ఇళ్లకు నీళ్లతో పాటు పాల ప్యాకెట్ల నుంచి దినసరి కూరగాయల వరకు ఏం కావాలో కొనుగోలు చేసుకొని వచ్చి అందజేసేవారు. కోవిడ్ సమయంలో సంబంధీకులు, బంధువులు కూడా తమ ఇంటి వైపు కన్నెత్తి చూడని తరుణంలో వలంటీర్ హాజీ చేసిన సేవలను గుర్తుకు చేసుకుంటే మాత్రం కళ్లలో నీరు తిరుగుతాయని బాధితులు గుర్తు చేసుకుంటున్నారు.

కరోనా సమయంలో అండగా నిలిచాడు



నాకు కరోనా వచ్చినపుడు కుటుంబమంతా అనేక అగచాట్లు పడ్డాం. బంధువులు సైతం మా దగ్గరకు రాలేకపోయారు. బయటకు పోయే పరిస్థితి లేనందును ఇంట్లోనే ఉన్నాం. అలాంటి సమయంలో యాడికి నం:1 సచివాలయానికి చెందిన వలంటీర్ హాజీ ధైర్యంగా ముందుకు వచ్చి మా కుటుంబానికి నిత్యావసరాలు తెచ్చి ఇచ్చాడు. మా నుంచి కరోనా సోకుతుందనే భయం లేకుండా మా కుటుంబానికి అండగా నిలబడ్డాడు. అలాంటి వలంటీర్లను కించపరుస్తూ పవన్ కళ్యాణ్ మాట్లాడటం బాధగా ఉంది. నాకు రాజకీయాలతో సంబంధం లేదు.

–సుధాకర్, కెనరా బ్యాంకు వీధి యాడికి

ప్రాణాలను ఫణంగా పెట్టి..



ఫీవర్ సర్వేలో పాల్గొన్న వలంటీర్ నవీన్‌కుమార్(ఫైల్)

గుంతకల్లుటౌన్: యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్‌ను కట్టడి చేయడంలో గ్రామ,వార్డు వలంటీర్ల పాత్ర వెలకట్టలేనిది. రెడ్‌జోన్లలోకి అడుగుపెట్టాలంటే వణికిపోయే పరిస్థితుల్లో వలంటీర్లు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి కరోనా పాజిటివ్ రోగుల కుటుంబాలకు విస్తృతంగా సేవలందించారు. అందులో సోనియా గాంధీ కాలనీకి చెందిన వలంటీర్ నవీన్‌కుమార్ ఒకడు. కాలనీలో పలువురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆ సమయంలో వైద్యసిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాడు. రోజూ ఉదయాన్నే పాజిటివ్ రోగుల కుటుంబ సభ్యులకు నిత్యావసరాలు అందజేశారు. వైద్య సిబ్బందితో ఫీవర్ సర్వే చేశాడు.

వలంటీర్లకు రుణపడి ఉంటాం



మూడేళ్ల క్రితం నాతోపాటు నాభర్తకు కరోనా సోకింది. వార్డు వలంటీర్ నవీన్ కుమార్ మమ్మల్ని అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే గుండెజబ్బుతో బాధపడుతున్న నా భర్త గంగాధర్ ఆస్పత్రిలో మరణించాడు. వలంటీర్ల సాయంతో అంబులెన్స్‌లో నా భర్త మృతదేహాన్ని గుంతకల్లుకు తీసుకొచ్చి డంపింగ్‌యార్డులో ఖననం చేశాం. హోమ్ క్వారంటైన్‌లో రోజూ కూరగాయలు, టాబ్లెట్లు ఇంటికి తెచ్చిచ్చి మాకు అండగా నిలిచారు. వలంటీర్లకు జీవితాంతం రుణపడి ఉంటాం. – జింకల లక్ష్మిదేవి, సోనియాకాలనీ, గుంతకల్లు

పథకాలతో ప్రజల సర్వతోముఖాభివృద్ధి

• తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కోనాపురంలో మహిళకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కర్ణపుడికిలో సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పెద్దవడుగూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోనాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మఒడి పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లికి రూ.13 వేలు అందించారన్నారు. నిరు పేదలకు ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇస్తోందన్నారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ పథకాలు ప్రజలకు వద్దకు చేరాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆదరించాలని కోరారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రధాన రహదారిపై మురుగు నీరు పోవడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని విద్యార్థులతో జగనన్న విద్యా కానుక గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయి స్వామి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎద్దుల శరబారెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చితంబరరెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ కొట్టాలపల్లి హరినాథరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, బీసీ విభాగం నేత వెంకటస్వామిగౌడ్, నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మీరంగారెడ్డి, రంగేశ్వరెడ్డి, మద్దిలేటి, సాంబశివుడు, భాస్కర్, రామాంజినేయులు, లక్ష్మీనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

నార్పల: రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం ఆమె కర్ణపుడికి, గడ్డంనాగేపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా పేద ప్రజలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందలేదన్నారు. పేదల కష్టాలను తెలుసుకున్న జగనన్న అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. జగనన్న చేస్తున్న మేలు పచ్చ పార్టీ నాయకులకు కనపడకపోవచ్చేమో కానీ రాష్ట్రమంతటా ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటిలోని వారందరికీ కనపడుతుందన్నారు. అనంతరం కర్ణపుడికి గ్రామానికి చెందిన బుసగాని భారతి ఇంటికి వెళ్లి ఆమె కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5,59,250 లబ్ధి చేకూరిందని వివరించారు. బయన్న కుటుంబం రూ.3,53,161, గడ్డంనాగేపల్లిలోని చౌడమ్మ కుటుంబం రూ.4,21,503, లక్ష్మీనారాయణమ్మ కుటుంబం రూ.4,50,743 లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య, నాయకులు వెంకటరాముడు, సుబ్బరాయుడు, బయన్న తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు

•ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



పూలకుంటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుత్తి రూరల్: ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూలకుంట, పి.ఎర్రగుడి గ్రామాల్లో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు వైఎస్సార్‌సీపీ నాయకులు మేళతాళాలు, తప్పెట్లతో ఘన స్వాగతం పలికి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి గడప వద్దకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలను దోపిడీ చేసి తెలుగు తమ్ముళ్లకు పంచి పెట్టడం తప్ప సామాన్య, నిరుపేద ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. బాబు పాలనలో పథకాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. నేడు జగనన్న అర్హత ఉన్న వారికి ఇంటి వద్దకే వలంటీర్ల ద్వారా పథకాలను అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 99 శాతం హామీలను నెరవేర్చారన్నారు. పవన్ కల్యాణ్ వలంటీర్ల గురించి తప్పుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తున్న వలంటీర్లను ప్రోత్సహించాలే గాని అలా కించపరచడం భావ్యం కాదని ఎమ్మెల్యే హితవు పలికారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ బుద్ధి తెచ్చుకొని వలంటీర్లకు భేషరతుగా క్షమాపణ చెప్పకపోతే వచ్చే ఎన్నికల్లో భారీ మూల్యం తప్పదని ఎమ్మెల్యే అన్నారు. మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతిరెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, పులకుంట సర్పంచ్ సుమలత, మోటా పాపన్న, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలా యాదవ్, మాజీ సర్పంచ్ కొండయ్య, స్థానిక నాయకులు రాజశేఖర్, కదిరప్ప, తిమ్మన్న, ఆంజినేయులు, పరుశురాముడు, బాలవెంకటస్వామి, శంకర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, జిట్టా నగేష్, దేవా, సాయినిరీక్షణ్‌రెడ్డి, సోర్టడీలర్ నాగయ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్లకు పవన్ క్షమాపణలు చెప్పాలి

గుంతకల్లు: వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం బీసీ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఉన్న అక్కసును వలంటీర్లపై చూపించారని, అయితే పవన్ వ్యాఖ్యలు ఆయనకే దెబ్బకొట్టాయన్నారు. పవన్‌కళ్యాణ్ మతి భ్రమించి రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనడం చేతగాక వలంటీర్ల మీదపడి ఏడవం దేనికని ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్న చాలా మందికి వలంటీర్ల ఉద్యోగాల ద్వారా ఉపాధి కల్పిస్తే దాన్ని కూడా రాజకీయంగా ఉపయోగించుకోవాలనుకోవడం దారుణమన్నారు. అసలు పవన్‌కు ఒక అజెండా ఉందా, తలా తోక లేకుండా మాట్లాడుతున్న దానికి నాగబాబు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. తమ్ముడు చేసే తప్పులను సరి చేయాల్సిన అన్నయ్య ఆ తప్పును సమర్థించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. అన్నదమ్ములు ఇద్దరూ చెంపలు వేసుకొని వలంటీర్లకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

అడిగిన వారందరికీ పనులు

బుక్కరాయసముద్రం: అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీఓ విజయభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం వడియంపేట, రేగడి కొత్తూరు, కొర్రపాడు-1, గోవిందపల్లి సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం రేగడి కొత్తూరులో ఉపాధి పనులు పరిశీలించి కూలీల మస్టర్లు తనిఖీ చేశారు.

టీడీపీ కార్యకర్త బైండోవర్

యాడికి: సామాజిక మాధ్యమాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులపై తరచూ అసభ్యకరమైన పోస్టులు చేస్తున్న మండల కేంద్రానికి చెందిన టీడీపీ కార్యకర్త మధు రాజును బుధవారం డిప్యూటీ తహసీల్దార్ బాలమ్మ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ శంకర్ రెడ్డి, ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. అనంతరం సీఐ మధురాజుకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

పిల్లల హాజరు శాతం పెంచాలి

తాడిపత్రి అర్బన్: అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారుల హాజరు శాతాన్ని పెంచాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు విజయ్‌కుమారి, లక్ష్మీదేవి సిబ్బందికి సూచించారు. బుధవారం హరిజనవాడ-1,2 అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేంద్రాల్లోని రికార్డులు, రిజిష్టర్లతోపాటు స్టాకును పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, కుళ్ళాయమ్మ, సౌజన్య, హెల్పర్లు శ్రీలత, రంగనాయకమ్మలు ఉన్నారు.

ఆర్బీకేల్లో విజిలెన్స్ తనిఖీలు

బుక్కరాయసముద్రం: రోటరీపురం, వడియంపేట రైతు భరోసా కేంద్రాలను బుధవారం విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఇంజినీరు రవీంద్రబాబు తనిఖీ చేశారు. కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. కేంద్రాలకు ఎన్ని టన్నుల ఎరువులు వచ్చాయి, ఎన్ని క్వింటాళ్ల వేరుశనగ విత్తనం వచ్చిందో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ విజయభాస్కర్, ఏం శ్యాం సుందర్‌రెడ్డి, ఈఓఆర్‌డీ దామోదరమ్మ ఉన్నారు.

వరకట్నం కేసు నమోదు

గుంతకల్లు రూరల్: స్థానిక దోనిముక్కల రోడ్డులోని ఇందిరమ్మ కాలనీ వాసి సురేష్‌పై బుధవారం అదనపు కట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సురేష్ తెలిపారు. 2006లో సురేష్‌కు శశిరేఖతో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.60 వేలు నగదు, 5 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చారు. ప్రస్తుతం వీరికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. కాగా అదనంగా మరో రూ.5 లక్షలు కట్నంగా ఇవ్వాలని తన భర్త సురేష్ తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని బాధితురాలు శశిరేఖ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మెరుగైన సేవలందించండి

గుంతకల్లుటౌన్: జాబ్ చార్ట్ ప్రకారం వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రజలకు మెరుగైన సేవలందించాలని కమిషనర్ మల్లికార్జున ఆదేశించారు. బుధవారం కౌన్సిల్‌హాల్‌లో వార్డు అడ్మిన్లు, కార్యదర్శులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు వార్డు పరిధిలో వచ్చిన అర్జీలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరించేలా చూడాలన్నారు. ఆర్ఓ నాసిర్‌హుసేన్, కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ ఉమామహేశ్వరనగర్‌లో సీసీ డ్రైనేజీ పనులను పరిశీలించారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

• పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు సిగ్గు చేటు




మహిళకు ధ్రువపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: వలంటీర్లపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సిగ్గు చేటని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. బుధవారం సిబి రోడ్డులోని పాత మున్సిపల్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ ప్రతి గడపలో సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ కారణమన్నారు. అలాంటి వలంటీర్ వ్యవస్థను చూసి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. మహిళలను అక్రమ రవాణా చేస్తున్నారని అనడం దుర్మార్గమన్నారు. వలంటీర్ వ్యవస్థను నడ్డి విరస్తానంటూ మాట్లాడడం చూస్తే పవన్ కళ్యాణ్‌కు ప్రజాస్వామ్యం మీద ఎంత నమ్మకం ఉందో అర్థమవుతుందన్నారు. వలంటీర్ వ్యవస్థ గురించి మాట్లాడే నైతిక హక్కు పవన్‌కు లేదన్నారు. వారాహి యాత్ర పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని, పవన్ కళ్యాణ్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి విమర్శించారు. తన పార్టీ విధి విధానాలను చెప్పుకోలేక ఇతరులను కించపరిచేలా మాట్లాడడం సరి కాదని ధ్వజమెత్తారు. చంద్రబాబు డైరెక్షన్‌లోనే పవన్ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యే మహిళలకు ధ్రువపత్రాలను అందజేశారు. కౌన్సిలర్లు ఫయాజ్‌బాషా, రంగనాథ్ రెడ్డి, చిన్న నాగిరెడ్డి, తహసీల్దార్ మునివేలు, కమిషనర్ జి.రవి,మున్సిపల్ పాల్గొన్నారు.

యల్లనూరు: జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని ఎంపీపీ గంగాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి విజయ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం యల్లనూరు-2 సచివాలయం వద్ద జగనన్న సురక్ష గ్రామసభను మండల స్పెషలాఫీసరు ఫిరోజ్‌ఖాన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు పలువురికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ ఓబులమ్మ, ఎంపీటీసీ తిమోతి, తహసీల్దారు సుమతి, ఎంపీడీఓ వీరరాజు, హెచ్ఓ ఫజులున్నీసాబేగం, ఏఓ రామకృష్ణుడు, ఎస్ఐ రామకృష్ణ, ఏపీఓ షబ్బీర్‌బాషా, ఎంఈఓ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పాళ్యంతండాలో బుధవారం సర్పంచ్ వెంకటేష్‌నాయక్ అధ్యక్షతన జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్పెషలాఫీసర్ అప్పాజీ, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ పలువురికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు.

గుత్తి రైల్వేస్టేషన్ తనిఖీ



ఏజీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుత్తి: గుత్తి రైల్వే స్టేషన్‌తో పాటు ప్లాట్‌ఫారాలు, సీడబ్ల్యూ డిపో తదితర వాటిని దక్షిణమధ్య రైల్వే ఏజీఎం ధనుంజయ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరికొత్త వ్యాప్‌కోటిక్ ఇంజిన్లను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం డీజిల్ షెడ్ షెడ్యూల్ సందర్శించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో గుత్తి డీజిల్ షెడ్ సీనియర్ డీఎంఈ రమేష్, గుంతకల్లు ఏడీఆర్ఎం సుధాకర్, సీనియర్ డీఓఎం శ్రవణ్‌కుమార్, సీనియర్ డీఈఎన్ సంజీవ్ కుమార్, డీఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైళ్లను ఆపాలని వినతి

గుత్తిలో గతంలో మాదిరిగానే అన్ని రకాల రైళ్లను ఆపాలని దారి మళ్లించిన రైళ్లను తిరిగి గుత్తి రైల్వే స్టేషన్ మీదగా నడపాలని వైఎస్సార్ సీపీ నాయకులు ఏజీఎం ధనుంజయ్‌కు వినతిపత్రం అందించారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, సీనియర్ నాయకులు జీఎం బాషా, పగడాల శ్రీనివాసులు, కెఎం రంగనాయకులు, నిర్మలా రెడ్డి, వెంకటేష్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలు వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం



మహిళతో మాట్లాడుతున్న కేతిరెడ్డి హర్ష

తాడిపత్రి: సంక్షేమ పథకాల అమలు వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం గన్నెవారిపల్లి పంచాయతీ పరిధిలోని సచివాలయం – 2 పరిధిలో ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ న్యాయం జరుగుతోందన్నారు. ఎంపీడీఓ రంగారావు, ఈఓఆర్డీ జిలాన్‌బాషా, ఏపీఓ గంగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, సచివాలయ సిబ్బంది, ఎంపీపీ సరస్వతి, జడ్పీటీసీ రమణమ్మ, వాలంటీర్లు, కౌన్సిలర్ రాఘవేంద్ర, సర్పంచులు పురుషోత్తం రెడ్డి, హనుమంతరెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, కాలనీకి చెందిన నాయకులు ప్రదీప్ రెడ్డి, ప్రభాకర్, ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహిళ అదృశ్యం

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో నిద్రిస్తున్న మహిళ అదృశ్యమైంది. కసాపురం ఎస్ఐ గోపాలుడు వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం, గద్వాల్ జిల్లా చుండూరుకు చెందిన శివశంకర్‌నాయుడి భార్య రాజేశ్వరి తన తండ్రి కర్రెన్నతో కలిసి ఈనెల 8న నెట్టికంటుడి దర్శనార్థం కసాపురం వచ్చారు. దర్శనానంతరం అదే రోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో నిద్రించారు. 9న తేదీ ఉదయం లేచి చూసేసరికి రాజేశ్వరి కనిపించలేదు. చుట్టుపక్కల మొత్తం గాలించినా ఆమె ఆచూకీ లభించలేదు. రాజేశ్వరి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రోత్సాహక బహుమతులు అందజేత

పుట్లూరు: స్థానిక జెడ్పీఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థినులు పల్లవికి రూ.8వేలు, శ్రావణికి రూ.6వేలు అందజేశారు. హెచ్ఎం విజయలక్ష్మి, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కత్తి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని రైల్వే కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. షర్మిల అనే మహిళ గత ఆదివారం రైల్వే కమ్యూనిటీ హాల్ వద్ద పిల్లలతో కలిసి వెళుతుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి వెనక నుంచి వచ్చి మెడలోని రెండున్నర తులాల బంగారు చైన్‌ను ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉప సర్పంచుకు పరామర్శ

పామిడి: ఎద్దులపల్లి ఉప సర్పంచు తిప్పారెడ్డి తల్లి పుల్లమ్మ(75) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పుల్లమ్మ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ కుళ్ళాయి స్వామి దేవస్థానం
గూగూడు గ్రామం, నార్పల మండలం, అనంతపురము జిల్లా.
శ్రీ గూగూడు కుళ్ళాయి స్వామి దేవస్థానము నందు మరియు దేవస్థాన ఆవరణం నందు CC కెమరాలు అమర్చుటకు కొటేషన్లు ఆహ్వానించడమైనది. ఆసక్తి కలవారు 18-07-2023వ తేదీ లోపల తమ కొటేషన్లను దేవస్థానం కార్యాలయం నందు సమర్పించవలెను.
ఇతర వివరములకు సంప్రదించండి సెల్ : 9966002757
పి. శివశంకర్ రెడ్డి, చైర్మెన్ మరియు కమిటి సభ్యులు
సం/- యస్. శోభ, కార్యానిర్వాహణాధికారి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడిపత్రి డివిజన్
9912220722, 9010223701
9912220732, 9010588846